మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :328 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 28-04-2025 పేజీలు :8 వెల : 3 రూ

## తెలంగాణ కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పదవి కాలం ఏప్రిల్ 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం కొత్త సీఎస్ ను ఎంపిక చేసింది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంతకాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. చివరికి రామకృష్ణారావు పేరును ఖరారు చేసింది. సీనియారిటీ జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు ఆరుగురు అధికారులు రేసులో ఉన్నారు. తుది జాబితాను పరిశీలించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించాలని నిర్ణయించింది. 2014 నుంచి ఆర్థికశాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్న రామకృష్ణరావు.. ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడం, కేంద్ర నుంచి నిధులు రాబట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఇతర అవసరాల దృష్ట్యా రామకృష్ణారావును సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, పరిపాలనలో విఫలమైందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం తమకు లేదన్నారు. అయితే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఒకప్పుడు రాష్ట్రంలో భూములు రేట్లు ఎలా ఉండేవి. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే భూములు రేట్లు పడిపోతాయా అని కేసీఆర్ ప్రశ్నించారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. ముందుగా జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. కన్నతల్లి, జన్మభూమిని మించిన స్వర్గం లేదని అన్నారు. వీరులను కన్న గడ్డ మీద బీఆర్ఎస్ సభ పెట్టుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. సరిగ్గా 25 ఏళ్ల క్రితం ఇదే రోజున గులాబీ జెండా ఎగిరిందని కేసీఆర్ గుర్తు చేశారు. ఆనాటి నుంచి నేటికి గులాబీ జెండాను ఆదరిస్తున్నారని తెలిపారు. నిర్విరామంగా పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించామని అన్నారు. ఉద్యమం జెండా ఎట్టి పరిస్థితుల్లో దించే ప్రసక్తే లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. జెండా దించితే నన్ను రాళ్లతో కొట్టాలని స్వయంగా చెప్పానని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చినా జెండా దించలేదని అన్నారు.

నిరాదరణకు గురైన తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులు నింపామని కేసీఆర్ అన్నారు. వలసవాదుల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించామని తెలిపారు. అధికారంలోకి వచ్చాక విధ్వంసమై తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించామని చెప్పారు. అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించుకున్నాం.. మూడేళ్లలో కాళేశ్వరం కట్టాం, పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండించామన్నారు. ప్రతి రైతును కళ్లలో పెట్టుకుని చూసుకున్నామని కేసీఆర్ తెలిపారు. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు పథకం తీసుకొచ్చామన్న కేసీఆర్, రైతుబీమా అమలు చేసి రైతు కుటుంబాలను ఆదుకున్నామన్నారు. అన్ని పంటలకు సకాలంలో రైతుబంధు జమచేశామని, ఎన్నికల అజెండాలో చెప్పని ఎన్నో పథకాలను అమలు చేశామన్నారు. దళితబంధు, రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబీమా వంటి అనేక చారిత్రాత్మక పథకాలు తీసుకొచ్చి అన్ని వర్గాల ప్రజల రూపురేఖలు మార్చుకున్నామని కేసీఆర్ అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎంతో గోసపడ్డారని తెలిపారు. ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే అన్నారు. తెలంగాణ సాధించుకొస్తామని 2లో

## ఔదార్యం చాటుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం..



ఆయన పేరు చొప్పరి లింగయ్య సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వాసి. బతుకుదెరువు కోసం అప్పుల బాధ భరించలేక దుబాయ్ వెళ్ళాడు. గత వారం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గల్ఫ్ కార్మికుడు చొప్పరి లింగయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సెల్ఫీ వీడియో ద్వారా విజ్ఞప్తి చేశాడు. దీంతో స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా ఫ్లైట్ టికెట్ కొని పంపించారు. స్వదేశానికి లింగయ్యను రప్పించారు.అప్పుల బాధ భరించలేక చొప్పరి లింగయ్య గల్ఫ్ దేశానికి వలస వెళ్లాడు. అక్కడ పారగాన్ కంపెనీలో ఉద్యోగమనే వెళ్ళిన చొప్పరి లింగయ్యకు మొదట్లో బాగానే ఉన్నా, తరువాత ఆరోగ్యం క్షీణించి నడవలేని పరిస్థితుల్లో అనారోగ్యం పాలయ్యాడు. భారతదేశానికి తిరిగి రావాలన్న పాస్‌పోర్ట్ కంపెనీ వాళ్ల దగ్గర ఉండిపోవటంతో.. గతి లేని పరిస్థితిలో తన ధీనగాథను సెల్ఫీ వీడియోలో వివరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ వేడుకున్నారు.

లింగయ్యది సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అవ్వటంతో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి లింగయ్యను ఇక్కడికి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేశారు. గల్ఫ్ ఎన్నారై సంఘాలతో ఎంబసీతో సంప్రదింపులు చేసిన ఎన్ఆర్ఐ సంఘాలు లింగయ్య పని చేస్తున్న కంపెనీకి వెళ్లి కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి డాక్యుమెంటేషన్ ప్రాసెస్ పూర్తి చేసి భారత్‌కు పంపేందుకు ఏర్పాటు చేశారు. చొప్పరి లింగయ్య కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వైజరీ కమిటీ మొత్తం వ్యవహారం సమన్వయం చేశారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న తనకి బాగోగులు చూసుకోవడానికి పంపించి,ఫ్లైట్ టికెట్ డబ్బులు చెల్లించి స్వగ్రామానికి తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు చొప్పరి లింగయ్య, ఆయన కుటుంబ సభ్యులు.

## కేసీఆర్ కామెంట్స్.. మంత్రులు రియాక్షన్

హైదరాబాద్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మనసంతా విషం నింపుకుని.. పదేపదే కాంగ్రెస్ పార్టీని విలన్‌లా చిత్రీకరిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఎల్కతుర్తి బహిరంగ సభ వేదిక పై నుంచి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కార్‌తోపాటు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీనే విలన్ అని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి ఆదివారం హైదరాబాద్‌లో స్పందించారు. తమ ప్రభుత్వం ఏమైనా పొరపాట్లు చేసి ఉంటే చెప్పొచ్చునన్నారు. కేసీఆర్ ఏమైనా మంచి సూచనలు ఇస్తారనుకున్నామని తెలిపారు. కానీ కేసీఆర్‌లో ఉక్రోషం తప్ప వేరేమీ కనిపించ లేదన్నారు. కేసీఆర్ వల్లే ధనిక రాష్ట్రం కాస్తా అప్పులపాలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులున్నా తమ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణను కొల్లగొట్టి లూటీ చేశారు కాబట్టే కేసీఆర్ ఓడిపోయారు ఆరోపించారు. కేసీఆర్ చేసిన పనులు అసెంబ్లీ సాక్షిగా చెబుదామనుకున్నాం.. కానీ కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని ఈ సందర్భంగా పొంగులేటి గుర్తు చేశారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చన కలెక్టర్ భార్య..



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ కోయ హర్ష సతీమణి విజయ డెలివరీ అయ్యారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స చేసిన వైద్యులు కాన్పు చేశారు ఈ కాన్పులో రెండవ కొడుకుకు విజయ జన్మనిచ్చింది. కాగా తల్లి కొడుక సురక్షితంగా ఉన్నారని స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ అరుణ పేర్కొన్నారు. కలెక్టర్ సతీమణి సాఫ్ట్ వేర్ అయినప్పటికీ మొదటి నుంచి గోదావరిఖని ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం వస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్, గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ చెప్పారు.మెడికల్ కాలేజ్ తోపాటు ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్ పేర్కొన్నారు. ఇదే క్రమంలో కలెక్టర్ సతీమణి చికిత్స నిమిత్తం ఆస్పత్రి ఇక్కడికే వస్తున్నట్లు వివరించారు. అన్ని విభాగాల వైద్యులు, శస్త్రచికిత్సకు అవసరమైన అధునాతన పరికరాలు, మందులు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రి సేవలందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఏకంగా జిల్లా కలెక్టర్ సతీమణి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందడం పట్ల అందరికి ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నట్లు వైద్యులు చెబుతున్నారు. అధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటే.. అందరికి మరింత నమ్మకం కలుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# సభలో కేసీఆర్ ఉగ్రరూపం

బయల్దేరిన ఉద్యమకారుల్ని ఇందిరా గాంధీ ప్రభుత్వం పిట్టల్లా కాల్చేసిందని కేసీఆర్ గుర్తు చేశారు. మళ్లీ అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉండి.. మరోసారి ప్రజలను మోసం చేస్తుందన్నారు.

పాలన చేతకాక రాష్ట్రాన్ని ఆర్థికంగా కాంగ్రెస్ పాలకులు దివాలా తీయించారని కేసీఆర్ మండిపడ్డారు. 80-90శాతం పూర్తయిన ప్రాజెక్టులను పూర్తి చేయకుండా పక్కన పెట్టారన్నారు. పేద మహిళల కోసం తీసుకువచ్చిన కేసీఆర్ కిట్ పథకం నిలిపివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొన్నాళ్లు సమయం ఇవ్వాలని ఇన్నాళ్లు బయటకు రాలేదు. ఇప్పటి నుంచి ప్రజా సమస్యలపై అందరి తరఫున పోరాడతానని స్పష్టం చేశారు. రాష్ట్రా అభివృద్ధి కోసం భూములు అమ్మొచ్చు.. అభివృద్ధి చేయొచ్చు కానీ, ఏది అమ్మాలో విచక్షణ ఉండాలన్నారు. ఎక్కడైనా యూనివర్సిటీ భూములు అమ్ముతారా?' అని కేసీఆర్ ప్రశ్నించారు. కమిషన్ల పేరుతో జనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని కేసీఆర్ మండిపడ్డారు.

ఎవరు తెచ్చినా.. బాగున్న పథకాన్ని కొనసాగించాలని కేసీఆర్ అన్నారు. వైఎస్ఆర్ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని రద్దు చేయలేదన్న కేసీఆర్.. అదే పేరుతో ఆ పథకాన్ని కొనసాగించామన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, పోలీసులకు చెబుతున్నా.. డైరీల్లో రాసుకోండి.. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని ఆపడం ఎవరి తరం కాదన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వైఖరిపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతా భభ్రమానం..భజగోవిందం. శుష్క ప్రియాలు.. శూన్య హస్తాలని విరుచుకుపడ్డారు. ఆపరేషన్ కగార్ అనే పేరుతో ఛత్తీస్‌గఢ్‌లో గిరిజనులు, యువతను ఊచకోత కోస్తున్నారని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చలకు పిలవాలని నక్సలైట్లు కోరుతున్నారు. వాళ్ల విజ్ఞప్తి మేరకు నక్సలైట్లను చర్చలకు పిలవాలన్నారు. బలగాలు ఉన్నాయని అందర్నీ చంపుతూ వెళ్తే.. ప్రజాస్వామ్యం అనిపించుకోదన్న కేసీఆర్.. ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ఆపాలని రజతోత్సవ సభ వేదికగా తీర్మానం చేసి ఢిల్లీకి పంపుదాం అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు వెళ్లే వాహనాలను పర్యవేక్షించిన భద్రారెడ్డి

ఘట్కేసర్ ఏప్రిల్ 27 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని యామనంపేట ఎక్స్ రోడ్ వద్ద టిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ వెళ్లే వాహనాలను పరివేక్షించిన భద్రారెడ్డి.

భద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త కు రజతోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పోచారం మున్సిపల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మార్షల్ ఆర్ట్స్‌లో ప్రపంచ రికార్డు సాధించిన బొల్లెపాక నిహాల్





### -అత్యధిక ఎయిర్ పంచెస్ (45,808) కొట్టిన నిహాల్
### -హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్): హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన నిహాల్ బొల్లేపాక తన అసాధారణ ప్రతిభతో అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించాడు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఇండో-నేపాల్ ఇంటర్నేషనల్ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక ఎయిర్ పంచెస్ (45,808) కొట్టి హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాడు.


ఈ ఘనతను సాధించడంలో అమీకల్ స్పోర్ట్స్ అకాడమీ మరియు విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రోత్సాహం మరుపరానిది. మొత్తం 409 మంది పాల్గొన్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో నిహాల్ తన అసాధారణమైన శ్రమ, పట్టుదలతో అందరినీ ఆకట్టుకున్నాడు. నిహాల్ 'ఛాంపియన్స్ షోటోకాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ' (%జూహీూ%)లో శిక్షణ పొందుతున్నాడు. ఈ అకాడమీ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ బి. రవికుమార్ గౌడ్ నిహాల్‌కు మార్గదర్శకుడిగా నిలిచారు. చిన్న వయసులోనే అంతటి ఘనతను సాధించిన నిహాల్ తాటికాయల గ్రామానికి గర్వకారణంగా మారాడు. సర్టిఫికెట్, మెడల్, ట్రోఫీతో మెరిసిపోతున్న నిహాల్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. అతడి విజయాన్ని కుటుంబ సభ్యులు, గురువులు, గ్రామస్తులు అభినందిస్తూ గర్వపడుతున్నారు. భవిష్యత్తులోనూ నిహాల్ మరింత ఉన్నత స్థాయిలో దేశానికి పేరు తెచ్చేలా మారాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. నిహాల్ ప్రస్తుతం హైదరాబాద్ నగారంలోని సెయింట్ మేరీస్ బెథానీ కాన్వెంట్ విద్యాలయలో 6వ తరగతి చదువుతున్నాడు.

## పోలా అదిరిపోలా.. మల్లారెడ్డి ఊర మాస్ స్టెప్పులు..



బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభకు హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి ముస్తాబైంది. సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గులాబీ పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా చూపించేందుకు సర్వం సిద్ధం చేసింది.. ఇందుకోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణం ఏర్పాటైంది. 5 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. బీఆర్ఎస్ కటౌట్లు, ఫ్లెక్సీలు, జెండాలతో వరంగల్, ఎల్కతుర్తి గులాబీమయంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మందిని తరలించడమే లక్ష్యంగా పెట్టుకున్న గులాబీ పార్టీ.. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా జన సమీకరణ చేసింది.. పార్టీశ్రేణులు అన్ని జిల్లాల నుంచి ఇప్పటికే ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి తరలివెళ్తున్నాయి. వేలాదిగా వస్తున్న కార్యకర్తలతో వరంగల్ పరిసరాలు గులాబీమయం అయ్యాయి. సాయంత్రం జరిగే బీఆర్ఎస్ సభలో కేసీఆర్ ప్రసంగం కోసం రెట్టించిన ఆసక్తితో ఎదురుచూస్తున్నారు కార్యకర్తలు. విపక్షాలు సైతం కేసీఆర్ ఏం మాట్లాడుతారా అనే ఉత్కంఠతో ఉన్నాయి.

## సీనియర్ రిపోర్టర్ కిరణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు



ఘట్కేసర్ ఏప్రిల్ 27 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో జర్నలిస్ట్ స్టేట్ యూనియన్ మెంబర్, దిశ సీనియర్ రిపోర్టర్ కిరణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిసిన తోటి పాత్రికేయ మిత్రులు. ఈ కార్యక్రమంలో నరసింహ, సత్యనారాయణ, శివారెడ్డి, నర్సింగ్ రావు, రాము, సంపత్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న రిపోర్టర్ కి గాయం



ఘట్కేసర్ ఏప్రిల్ 27 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ ఓఆర్ఆర్ కేటీఆర్ వచ్చిన సందర్భంగా అక్కడే కవర్ చేస్తున్న ప్రైమ్ నైన్ రిపోర్టర్ కి కార్యకర్తల తోపులాటల వలన కనుబొమ్మకు గాయం జరగడం జరిగింది.

రిపోర్టర్ ని హాస్పిటల్ కి తీసుకెళ్లి ప్రథమ చికిత్స నిర్వహించి ఇంటికి తీసుకెళ్లడం జరిగింది.

ఏ పార్టీ వారైనా రిపోర్టర్లని చూసుకోగలరని, పాత్రికేయ మిత్రులు చెప్పడం జరిగింది. గాయం పై సోమవారం పూర్తి సమాచారం రావచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రజతోత్సవ సభకు గచ్చిబౌలి నుండి భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్ల తో కలిసి భారీ సంఖ్యలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తరలివెళ్లారు. అంతకు ముందు ఖాజాగూడలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం భారీ జన సందోహంతో డప్పుల చప్పుళ్లతో , బాణసంచా కాల్చుకుంటూ భారీ ఎత్తున సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసిఆర్ కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారాని, అతి త్వరలో మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్, కొండాపూర్ డివిజన్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, తెలంగాణ ఉద్యమ కారులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ సందర్భంగా పార్టీ జెండా ఎగరవేసిన పోచారం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు



పోచారం ఏప్రిల్ 27 (నమస్తే హైదరబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, ఒకసారి మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సందర్భంగా దుర్గ బద్దం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసిన పోచారం మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు.

అనంతరం చలో వరంగల్ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సభస్థలికి వాహనాలలో వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మెట్టు బాల్రెడ్డి, సాయి రెడ్డి, వివిధ హెూదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 139వ మేడే ను జయప్రదం చేయండి

## పని గంటల పెంపదలకు,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడుదాం

## ఎస్కే. సయ్యద్ టియుసిఐ జిల్లా నాయకులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 27:
కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే విధంగా ఆర్ఎస్ఎస్,బిజెపి సర్కార్ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం 139 వ మే డే ను జరపాలని టియుసిఐ జిల్లా నాయకులు ఎస్కే.సయ్యద్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్లో మేడే గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుసీఐ జిల్లా నాయకులు ఎస్కే. సయ్యద్ పాల్గొని మాట్లాడుతూ 139 వ మేడే కార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని తెల్లవారుజామున లేసి నగరాన్ని, రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చెస్తున్నటువంటి శానిటేషన్ వర్కర్స్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదనివారు అన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల ను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను దేశ కార్మిక వర్గం నిర్వహిస్తుందని ఈ సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు,అన్ని తరగతుల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. నేడు దేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజన ప్రజలను కాల్చి చంపుతున్నారని, దేశ ఖనిజ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెట్టడానికి బిజెపి సర్కార్ పూనుకున్నదని ఆరోపించారు. తక్షణమే కాల్పులను విరమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసీఐ నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, టియుసీఐ జిల్లా నాయకులు చిత్తలూరి లింగయ్య, కట్ట రమేష్, బచ్చలకూరి ప్రసాద్, సాహెబ్ హుస్సేన్, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ రజతోత్సవ సభకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు





దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజత్సవ సభకు ఆదివారం దేవరుప్పుల మండలం ప్రధాన చౌరస్తా నుండి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి మండల వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గులాబీ జెండా పట్టుకుని జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ భారీ ఎత్తున బహిరంగ సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ది అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ స్థాపించిన ఈ 24వసంతాలు పూర్తిచేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా. తెలంగాణ ఉద్యమాన్ని వేదికగా నిలిచిన వరంగల్ జిల్లాలో రజతోత్యావ సభకు బయలుదేరుతున్నామని తెలిపారు. ఈ 24 సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ అనేక ఎత్తు పల్లాలను చూసిందని. గతంలో గుంపెడు మంది ఉద్యమకారులతో ముందుకు సాగిందని. నేటి రాష్ట్ర ప్రభుత్వానికి బిఆర్ఎస్ నాయకులు భయపడే వ్యక్తులు కాదని అన్నారు. గతంలో రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ముందుకు సాగిందన్నారు. చిత్తశుద్ధి ఆశయ శుద్ధితో గాందేయా మార్గంలో కేసీఆర్ ముందుకు సాగారని కొనియాడారు. జరగబోయే రజ తోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. వారితోపాటు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, ఏల సుందర్ ,కారు పోతుల యాదగిరి, ఆలకుంట్ల యాదగిరి, గండి పెల్లి యాకయ్య, రామ్ సింగ్, కారు పోతుల బిక్షపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆల్ కైర్ లో టైలరింగ్ ,మెహిందీ డిజైనింగ్, కంప్యూటర్ శిక్షణ...

## సర్టిఫికెట్ల ను అందజేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ లోని ఆల్ కైర్ కార్యాలయంలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో భాగంగా టైలరింగ్ ,మెహిందీ డిజైనింగ్, కంప్యూటర్ శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి సర్టిఫికెట్ల ను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పేద , మధ్యతరగతి ప్రజలకు,మహిళలకు ఆర్థిక స్వావలంబన కై ఆల్ కైర్ సంస్థ ఎనలేని కృషి చేస్తుంది అని, వారిని ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. మహిళలకు టైలరింగ్ , మెహిందీ డిజైనింగ్, కంప్యూటర్ శిక్షణ ఇచ్చి వారికి జీవనోపాధి కల్పించడం వారి స్వశక్తి తో ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని , పేద ,మధ్య తరగతి మహిళల జీవితాలలో వెలుగులు నింపిన వారు అవుతారు అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఎవరి పై ఆధారపడకుండా స్వ శక్తి తో ఎదగాలని ,ఆర్థిక స్వావలంబన సాదించాలని, కృషితో జీవితంలో గొప్పగా రాణించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. పేద మహిళలకు చేయూత నివ్వాలనే ఉద్దేశ్యంతో పేద మహిళలకి కుట్టు మిషన్లను , మెహిందీ డిజైన్, కంప్యూటర్ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయి అని, ఆల్ కైర్ సంస్థ సామజిక కార్యక్రమాలు చేయడం చాల అభినందనీయమని సమాజము కోసం సమాజ సేవలు చేయడం చాల గొప్ప విషయం అని ఆల్ కైర్ సంస్థ ను ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరు సమాజం కొరకు చేయూతనందించాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సామాజిక దృక్పథంతో సమాజ సేవచేయడానికి ముందుకురావడం అభినందించ దగ్గ విషయం అని,ఎంతో మందికి ఆదర్శప్రాయులుగా నిలిచారని ,సమాజం పట్ల సేవ చేయాలనే తపన ప్రతి ఒక్కరికి ఉండాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మహ్మద్ ముబషీర్ అహ్మద్ సాహెబ్, మహమ్మద్ వకిల్ అహ్మద్ సాబ్, మహ్మద్ బేగ్, అక్బర్ ఖాన్, యూసఫ్ పాషా, నజీర్ ఖాన్, అక్తర్ ఖాన్, జుబేర్ బేగ్, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ "మన్ కి బాత్" కార్యక్రమం....

## వీక్షించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న మన ప్రియతమ భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ 121 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్రామ్గూడలో గల గచ్చిబౌలి డివిజన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ నాయకులు, బూత్ కమిటి సభ్యులు కార్యకర్తలు తో కలిసి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి వీక్షించారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించారు. పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఉగ్ర దాడి వెనుక ఉన్నవారికి కఠిన శిక్ష తప్పదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోందని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో 140 కోట్ల భారతీయుల బలం మనకు ఉందని, ఈ పోరులో అందరూ కలిసి పోరాడాలని ఆయన పిలుపు ఇచ్చారు. ప్రపంచం మొత్తం మనవైపే ఉందని, ఈ దాడి మన సంస్కృతి, విలువలు మరియు మానవత్వం పై కూడా దాడి చేసినట్లు, భారతీయులుగా మనం ఎప్పటికీ శాంతియుత జీవితం కోరుకుంటామని, కానీ ఇలాంటి ఘటనలు మన ఉద్దేశ్యాన్ని మరింత బలపరచుతాయన్నారు. ఇలాంటి ఘటనలు మన దేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మరింత బలమైన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ఈ దాడులను అంతర్జాతీయంగా ఖండించిన ఆయన, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలను ఉగ్రవాదంపై పోరాటం కోసం మన ప్రస్థానం తో చేరాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో మరింత సమర్థవంతంగా మారేలా ప్రేరేపిస్తుందని, భారతదేశం ఈ సంక్షోభానికి ప్రతిస్పందించడంలో ఆత్మవిశ్వాసం కలిగిన ఒక సమర్థ దేశంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్,నరసింహ రావు,వరలక్ష్మి ధీరజ్,రంజిత్ పూరి, శ్రీకాంత్ రెడ్డి, బబ్లు సింగ్, గోపాల్,బూత్ కమిటి సభ్యులు,డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు,కార్యకర్తలు స్థానిక నేతలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడి.. పిరికిపంద చర్య

## ఉగ్రవాదులు ప్రజలను మతం అడిగి హత మార్చడం దారుణం

## చింతకుంట్ల వెంకన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 27: పహల్గామ్‌లో మతం అడిగిన తర్వాత ఉగ్రవాదులు అమాయక ప్రజలను విచక్షణారహితంగా చంపడం దారుణమని ఉగ్రవాదుల పిరికిపంద చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న స్పష్టం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..

కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ ప్రజలతో పాటు దేశ ప్రజలకు రక్షణ కల్పించడంలో విఫలమైందన్నారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని, దేశ సమైక్యత సమగ్రత కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ప్రాణ నష్టాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని, కాశ్మీర్లో శాంతి నెలకొల్పాలని అన్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కోరారు.

# అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :శాశ్వత అమావాస్య అన్నదాన కార్యక్రమం ఈరోజు మూసాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మూసాపేట్ వినాయక మండపం వద్ద నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి మూసాపేట్ ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు, వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసినందుకు రాజేశ్వరరావునీ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు, అనంతరం ఆర్యవైశ్య సంఘం సోదరులు అన్నదాన కార్యక్రమాన్ని రాజేశ్వరరావు చేతుల మీదగా ప్రారంభించి అన్న ప్రసాదాల వితరణ సుమారు 500 మంది వరకు అందజేశారు, అన్నదాన కార్యక్రమం ప్రతినెల నిర్వహించి ఎంతోమంది ఆకలి తీరుస్తున్నటువంటి ఆర్యవైశ్య సోదరులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా వారు చేపట్టిన ఈ కార్యక్రమం చాలా మంచిదని వారికి మా తరఫున ఎప్పుడు ఏ సహాయం కావాల్సి వచ్చినా పూర్తి సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చంద్రశేఖర్ గుప్త, జి కృష్ణమూర్తి గుప్తా, బి పూర్ణచంద్రరావు గుప్తా,మంచాల శ్రీనివాసరావు గుప్తా,పంచశీల శ్రీనివాస్ రావు, ఇలగల సాయి



ప్రసాద్,నువ్వుల లక్ష్మణ్, మంచాల శ్రీధర్, బిజ్జాల నాగేందర్, ఈరంటి నవీన్, సత్యనారాయణ, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1994 – 95 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థులు చదువు చెప్పిన గురువులు చంద్రారెడ్డి, యాదవ రెడ్డి, చర్మ సార్, ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చదివే సమాజంలో గౌరవం మరియు ఉద్యోగం ఉపాధితో పాటు సమాజంలో గొప్ప మార్పు తీసుకొస్తుందని తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసుకుని ఆయన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. నాటి విద్యార్థులే నేటి ఉద్యోగస్తులుగా వ్యాపారస్తులుగా ఎదగడానికి ఏకైక ఆయుధం విద్యనేనని అన్నారు. మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను మనకు వ విద్య బుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసిన ఉపాధ్యాయులను జీవితంలో ఎప్పుడు మర్చిపోరాదని అలాంటి విద్యాలయానికి గ్రామానికి ఎప్పుడు రుణస్తులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోలి తిరుపతిరెడ్డి, బస్వ రవీందర్ ,గౌడిశాల మల్లేష్ ,బికోజి, కొండయ్య,ఎల్లయ్య, శ్రీను,మహేందర్ ,మరి కొంతమంది పూర్వ విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన రాందేవ్ ఆసుపత్రి





నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):
మానవ జీవితంలో వైద్యం అతి ఖరీదైన వ్యవహారంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో అతి తక్కువ ఖర్చుతో కొన్ని సందర్భాల్లో ఉచితంగానే వైద్యం చేసేందుకు ముందుకు వచ్చిన రా%శీ%దేవ్ ఆసుపత్రి యాజమాన్య సేవా దృక్పథం అభినందనీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి వర్కర్స్, శానిటేషన్ సిబ్బంది, ఆశ వర్కర్స్ కు ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను కూకట్పల్లి రాందేవ్ ఆసుపత్రిలో నిర్వహించారు.ఈ శిబిరానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ క్యాంపు నందు 2వేల మంది సానిటరీ వర్కర్స్ మరియు 400 మంది ఆశ వర్కర్స్ ఉచిత పరీక్షలను వినియోగించుకున్నారు ఈ క్యాంపు లో ఒక్కొక్క వ్యక్తి కి రూ. 35వేల విలువగల వివిధ రకాల పరీక్షలను చేయడం జరిగింది.

ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ శాంపిల్ కలెక్షన్ రూమ్, డాక్టర్ కన్సల్టేషన్ విభాగాన్ని


కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లేబరేటరీ విభాగాన్ని కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్( ఐఏఎస్ ) బి యమ్ డి విభాగాన్ని ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య క్యాంపు ను నిర్వహించడం చాలా ఆనందం గా ఉందని, సమాజం లో ని అన్ని వర్గాల వారికి చేరువలో కి తీసుకు రావాలని హాస్పిటల్ మానేజ్మెంట్ విక్రందేవ్ రావ్, శ్రీమతి మీరా రావ్,ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్ ఆకాంక్షించారు. ఈ క్యాంపు ను హాస్పిటల్ ఎండి డాక్టర్ కె.కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు లో పాల్గొన్న వారిని సీఈవో డాక్టర్ ఎన్ యోబు అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, ప్రవీణ్, గోవింద్, రమణ, జ్యోతి బండి సుధ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి) :బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 25వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో మరియు 3వడివిజన్, 14వ డివిజన్ లలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి,ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి అనంతరం పార్టీ జెండాను ఎగురవేసిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వానలే వానలు.. అకస్మాత్తుగా మారిన వాతావరణం.




తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎండలు.. మరికొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ శాఖ పలు జిల్లాలకు వర్ష సూచన చేసింది. ద్రోణి ప్రభావంతో ఆదివారం, సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురుసే అవకాశం ఉందని పేర్కొంది.. మరికొన్నిచోట్ల ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉ ందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ రోజు తెలంగాణలోని కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా.. ఆదివారం ఉదయం నిజామాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, యాదాద్రి జిల్లాలో వర్షం కురిసింది.. ఇదిలాఉంటే.. ఉత్తర తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ వాడగలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా మెదక్ లో 42.9, కనిష్టంగా హనుమకొండ లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

ఏపీలో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.. కోస్తా ఆంధ్ర, రాయలసీమలో ఆదివారం, సోమవారం తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పలుచోట్ల పడే అవకాశం ఉందని.. 30 –40 కిమీ వేగంతో ఈదురుగాలులు కూడా వీయవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది.. ఇక దక్షిణ కోస్తాలో చూస్తే ఆదివారం, సోమవారం వాతావరణం పూర్తిగా పొడిగా ఉండే అవకాశం ఉంది. ఆదివారం అల్లూరి జిల్లా కూనవరం, కాకినాడ జిల్లా జగ్గంపేట, కిర్లంపూడి, ఏలేశ్వరం మండలాల్లో తీవ్రవడగాలులు,17 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు చ%ఙూాణపీూ% ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని.. జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

## అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం



**నమస్తే హైదరాబాద్ :** మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఉదయం కురిసిన అకాల భారీ వర్షానికి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని నిల్వ చెందిన ధాన్యం తడిసి నీటిపాలయ్యింది. ప్రభుత్వ అధికారులు వెంటనే తడిసిన ధాన్యం కొనుగోళ్లు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులు నిల్వ చెందిన ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ సందర్భముగా అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా కొనుగోళ్లు చేయాలని పలువురు రైతులు ప్రభుత్వ అధికారులను కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కే హెచ్ ఆర్ ఫౌండేషన్

**నమస్తే హైదరాబాద్ :** బి ఆర్ ఎస్ నాయకులు మజ్జిగ రాంబాబు తండ్రి నర్సయ్య మృతికి సంతాపం తెలిపిన మండల మరియు పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు మృతుని కుటుంబానికి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహకారం ఆత్మకూరు ఎం: ఆత్మకూరు పట్టణ కేంద్రం రాం నగర్ కాలనీ కి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు తండ్రి మజ్జిగ నర్సయ్య అనారోగ్యంతో శని వారం నాడు మధ్యాహ్నం మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ,తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి మృతుడు మజ్జిగ నర్సయ్య పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించి మృతుని కుటుంబానికి బి ఆర్ ఎస్ రాష్ట్ర నానాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఫౌండేషన్ తరపున 5000 రూ.ల ఆర్థిక సహకరాన్ని అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, జిల్లా నాయకులు కోరే భిక్షపతి, మహిళ మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ కొండపల్లి అబ్బ సాయిలు



బొంబాయి నరసయ్య కోరే అయాలం మజ్జిగ నరేష్ కోరి శీను ఎండి హైమద్ యాస మహేందర్ గడ్డం సతీష్ పంజాల రాజు లోడి ప్రదీప్ మజ్జిగ మల్లయ్య నాతి బిక్షపతి తదరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ రజితోత్సవ సభకు బయలుదేరిన ఆత్మకూర్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు



**నమస్తే హైదరాబాద్ :** ఈరోజు టిఆర్ఎస్ నిర్వహిస్తున్న రజతోత్సవ మహాసభకు ఆత్మకూరు మండలం నుండి పార్టీ కార్యకర్తలు ప్రజలు మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో వరంగల్ బయలుదేరారు.

## సాయిగూడెంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సాయిగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు గంగదారి సుధీర్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభకు తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు బిజని బాల్ రాజ్ , మిల్క్ సెంటర్ చైర్మన్ ఊదరి రాములు, మాజీ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు పుట్ట పవన్, భీమ గాని పెద్ద నరసింహులు, అలేటి నరసయ్య, సంగి స్వామి, కళ్లెం రవి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....



**నమస్తే హైదరాబాద్ :**

పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా ముందుగా పల్కం అమరవీరులకు జోహార్ అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు నివాళులర్పించారు 2001/2002 బ్యాచ్ 23 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు కలుసుకొని వారి మధుర క్షణాలు మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సంపద కన్నా సంస్కారం ముఖ్యం పెద్దల పట్ల గౌరవం అందరు తోటి స్నేహితుల తోటి ప్రేమ భావనతో స్నేహపూర్వకంగా ఉండాలని ఎల్లప్పుడు కలిసిమెలిసిగా ఉండాలని సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడుతూ మీ పిల్లలను కూడా అలాగే తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్ మోటకొండూరు ఉన్నత పాఠశాల పూర్వపు హెచ్ఎం యాదిరెడ్డి అంజిరెడ్డి లక్ష్మయ్య జనార్దన్ రెడ్డి శ్రీనివాసచారి మోహనా చారి బాలగంగాధర్ రెడ్డి సత్యం

వెంకటేశం అటెండర్ రాజయ్య విద్యార్థులు బచ్చ శ్రీశైలం సంజీవరెడ్డి గొడ్డబోయిన శ్రీనివాస్ బొట్ల రమేష్ వంగపల్లి శ్రీనివాస్ వట్టిపల్లి రాములు రాణి స్వప్న విద్య జయమ్మ భాగ్య లక్ష్మి బాల లక్ష్మి నాగరాజు సుజాత నరేందర్ రాజు క విట్టల్ పరిసరాములు కే నరేష్ వి నరేందర్ శ్రీశైలం మాధవి శ్రీలత రాములమ్మ రజిత రాణి ఆర్ మహేందర్ ప్రమీల కవిత హేమలత బాలమణి సునీత తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీనివాస కిడ్నీ హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం

**నమస్తే హైదరాబాద్ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక జగదేపూర్ చౌరస్తా ప్రగతి నగర్ లో ఆదివారం రోజున శ్రీ శ్రీనివాస కిడ్నీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కిడ్నీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ బానోతు మాట్లాడుతూ శిబిరానికి పట్టణ మరియు పరిసర ప్రాంతాల నుండి దాదాపుగా 200 మంది పేషెంట్లు హాజరయ్యారని మరియు వారందరికీ ఉచితంగా రక్త,మరియు మూత్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేసమని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ధన్యవాదాలు. తెలిపారు



మరిన్ని ఇలాంటి సేవలు భవిష్యత్తులో చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డా. నితిన్ షాహ్, సునీల్ కుమార్, మనోజ్, చక్రి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10 వ వార్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులు



**నమస్తే హైదరాబాద్ :** హౌసింగ్ బోర్డ్ కాలనీలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ గారి సూచన మేరకు గోవిందా చారి గల్లీలో సునీల్ అండ్ జబ్బర్ భాయ్ ఇంటి ముందట లో వోల్టేజ్ సమస్య వలన ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులకు కొత్తగా స్తంభాన్ని విధించి కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు అమర్చారు మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీలో హై టెన్షన్ వైర్లను తొలగిస్తామని హామీ ఇచ్చారు కాలనీలో ఎ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే దాన్ని పరిష్కరిస్తామని విద్యుత్ అధికారి ఏఈ సాయి కృష్ణ గారు అన్నారులిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి మిగతా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరామని అన్నారు కార్యక్రమంలో బాలేశ్వర్ సార్ వార్డ్ అధ్యక్షులు మొహమ్మద్ అమానుతుల్లా సునీల్ పాలడుగు శేఖర్ లైన్మెన్ బాలరాజ్ సాయి ఇతరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట ఈవోగా వెంకట్రావు నియామకం

**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఇ ఓ గా ఎస్. వెంకట్రావు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో ఆయన ఉమ్మడి జిల్లాలో నల్గొండ జాయింట్ కలెక్టర్ గా,సూర్యాపేట జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించాలి.

## ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతం చేయాలి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు తరలించాలి.....



**నమస్తే హైదరాబాద్ :**
ఆదివారం బీబీనగర్ మండలం లోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు పోచంపల్లి మండలంలోని భూదాన్ పోచంపల్లి జూలూరు పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం తగదని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ధాన్యం కొనుగోళ్ల జాప్యానికి సంబంధిత బీబీనగర్,జూలూరు పిఎసిఎస్ సీఈవో అధికారులకు షోకాస్ నోటీసు జారీ చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు.

మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రవాణా చేపట్టి మిల్లులకు తరలించాలన్నారు.

ఇకనైనా ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

అలాగే రైతులకు నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు వసతి కల్పించాలని, వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులు తమ ధాన్యాన్ని భద్రపరుచుకునేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

రైతులు ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాటినుండి తేమశాతం వచ్చేవరకు ప్రతిరోజు తేమశాతం పరిశీలిస్తూ రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.

కలెక్టర్ వెంట సివిల్ సప్లై అధికారులు ఏఎస్ఓ రోజా రాణి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక అతి తక్కువ ఖర్చుతో గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ!

గర్భాశయ క్యాన్సర్.. భారతీయ మహిళల్లో ఎక్కువగా వచ్చే క్యాన్సర్. సాధారణంగా ఈ క్యాన్సర్ నిర్ధారణ కోసం స్క్రీనింగ్ టెస్టులు చేయాలి. అది ఖర్చుతో కూడుకున్న విషయం. కానీ, ఇప్పుడు కాదు. ఎందుకంటే.. ఇప్పుడు మన ఇండియాలోనే తయారైన %వూం% కిట్లు అందుబాటులోకి వచ్చాయి. ఎలాగైతే కరోనా సమయంలో ఆర్‌టీపీసీఆర్ టెస్టులతో కరోనాను అతి తక్కువ ఖర్చుతో వేగంగా వ్యాధి నిర్ధారణ చేశారో. ఇప్పుడు ఈ అధునాతన %వూం% కిట్లతో గర్భాశయ క్యాన్సర్‌ను వేగంగా, కచ్చితత్వంతో నిర్ధారణ చేయవచ్చు. ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు ఈ %వూం% పరీక్షా కిట్‌లను ప్రారంభించారు. బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (%దీ×=ూజ%) నిర్వహించిన సమావేశంలో శాస్త్రీయ సమీక్ష ఫలితాలను ప్రకటించారు.

గోవాకు చెందిన మోల్బియో డయాగ్నోస్టిక్స్ ద్వారా ట్రూనాట్ %వూం-ఎ=% ప్లస్, పూణేకు చెందిన మైలాబ్ డిస్కవరీ సొల్యూషన్స్ ద్వారా పాథో డిటెక్ట్ ఈ రెండు బయోటెక్నాలజీ విభాగం కింద అభివృద్ధి చేసిన %వూం% కిట్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఈ కిట్లు చిప్-ఆధారిత రియల్-టైమ్ %ూజ= (=ూజ=%) సాంకేతికతను ఉపయోగిస్తాయి, ఈ కిట్లు కచ్చితత్వంతో పాటు వేగంగా వ్యాధి నిర్ధారణ చేస్తాయి. ఈ కిట్లు ప్రపంచవ్యాప్తంగా 96 శాతం కంటే ఎక్కువ గర్భాశయ క్యాన్సర్ కేసులకు కారణమైన ఎనిమిది హై-రిస్క్ %వూం% జన్యురూపాలను గుర్తించడానికి రూపొందించారు.

ఈ కిట్లను న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (%ూ××మీ%) నిపుణుల బృందం, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ ప్రివెన్షన్ అండ్ రీసెర్చ్ (%చీ×జూ=%) నోయిడా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ రిప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్ (%చీ×==జం%) ముంబైల సహకారంతో, %ఔనూ% ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ (%×ూ=జ%) మద్దతుతో నిర్వహించారు. గర్భాశయ క్యాన్సర్‌ను త్వరగా పరీక్షించడానికి రూపొందించిన రెండు మేడ్-ఇన్-ఇండియా %వూం% టెస్టింగ్ కిట్‌లను ప్రారంభించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. భారతదేశం శాస్త్రీయ ఆవిష్కరణలలో, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ రంగంలో పెరుగుతున్న విజయాన్ని గుర్తించడానికి ఇది సరైన సమయం అని అన్నారు.

# భారత్-పాక్ మధ్య యుద్ధం జరిగితే, అమెరికా-చైనా వైఖరి ఏమిటి?

పహల్గామ్ ఉగ్రవాద సంఘటన తర్వాత, భారతదేశం-పాకిస్తాన్ మధ్య సంబంధాలు గణనీయంగా క్షీణించాయి. రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. సింధు జల ఒప్పందాన్ని భారతదేశం నిలిపివేస్తే, భారత విమానాలకు గగనతలం ఇవ్వకూడదని పాకిస్తాన్ నిర్ణయించింది. రెండు దేశాలు సరిహద్దులో తమ బలగాలను పెద్ద ఎత్తున మోహరించాయి. సరిహద్దు అవతల నుండి వస్తున్న స్వరాలు.. పాకిస్తాన్‌కు చైనా పూర్తి మద్దతు ఉన్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తటస్థ కార్డు ఆడుతూ, భారత్-పాక్ రెండూ అమెరికాకు దగ్గరగా ఉన్నాయని అంటున్నారు. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే, రెండు దేశాల మధ్య యుద్ధం జరిగితే, అమెరికా-చైనా వైఖరి ఏమిటి?

అమెరికా సుంకాల భయం మొత్తం ప్రపంచాన్ని, ముఖ్యంగా చైనాను వెంటాడుతున్న తరుణంలో ఈ ప్రశ్న మరింత చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, చైనా %-% అమెరికా రెండింటికీ భారత మార్కెట్ అవసరం. రెండు దేశాలతో భారతదేశం ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. భారతదేశం చైనాతో వాణిజ్య లోటులో ఉంది. అమెరికాతో వాణిజ్య మిగులు ఉంది. అటువంటి పరిస్థితిలో, రెండు దేశాలకు భారతదేశం అవసరం. అటువంటి పరిస్థితిలో, ఇండో-పాక్ యుద్ధ సమయంలో, చైనా %-% అమెరికా, భారతదేశంతో తమ సంబంధాలను చెడగొట్టుకునే తప్పు చేయవంటున్నారు నిపుణులు. అది కూడా రెండు దేశాలు భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించాలనుకున్నప్పుడు. భారతదేశం, అమెరికా, చైనా మధ్య ఎలాంటి వాణిజ్యం కొనసాగుతుందో తెలుసుకుందాం.

డ్రాగన్ రిస్క్ తీసుకుంటుందా..?భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య వివాదంలో డ్రాగన్ ఎప్పటికీ బహిరంగంగా బయటపడదు. అలాగే, భారతదేశానికి హాని కలిగించే విధంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వదు. దీనికి ఒక ప్రధాన కారణం ఉంది. అది భారత్ %-% చైనా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉండటం. మనం గణాంకాలను పరిశీలిస్తే, 2025 ఆర్థిక సంవత్సరంలో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %ఖావి% 127.7 బిలియన్లుగా ఉంది. అయితే 2024 ఆర్థిక సంవత్సరంలో, ఈ వాణిజ్యం %ఖావి% 118.4 బిలియన్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో, భారతదేశం నుండి చైనాకు ఎగుమతులు 14.5 శాతం తగ్గి 14.25 బిలియన్ %ఖావి%లకు చేరుకున్నాయి. అయితే 2023-24లో ఇది 16.66 బిలియన్ %ఖూ% డాలర్లుగా ఉంది. అయితే, దిగుమతులు 2023-24లో 101.73 బిలియన్ డాలర్ల నుండి 2024-25లో 11.52 శాతం పెరిగి 113.45 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. 2023-24లో 85.07 బిలియన్ డాలర్లుగా ఉన్న చైనాతో వాణిజ్య లోటు గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 17 శాతం పెరిగి, 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం, చైనా భారతదేశానికి రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి.

భారత్‌లో వాణిజ్యం విస్తరించాలనుకుంటున్న చైనా మరోవైపు, గల్వాన్ ఎన్‌కౌంటర్ తర్వాత రెండు దేశాల మధ్య వాణిజ్యం పెరిగినప్పటికీ, చైనా పెట్టుబడులలో భారీ తగ్గుదల కనిపించింది. అది దాదాపుగా అతితక్కువగా మారిందని చెప్పవచ్చు. అమెరికా సుంకాలు అమలు చేసినప్పటి నుండి, చైనా పరిస్థితి గణనీయంగా దిగజారింది. అమెరికా చైనాపై భారీ సుంకాలను విధించింది. అటువంటి పరిస్థితిలో, చైనా కళ్ళు మరోసారి భారత మార్కెట్‌పై పడ్డాయి. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి భారతదేశం విధించే ప్రతి షరతును అంగీకరించడానికి చైనా ఇప్పుడు సిద్ధంగా ఉంది. భారతదేశంలో చైనా కంపెనీలు చేసే ఏదైనా జాయింట్ వెంచర్‌లో, ఆ చైనా సంస్థకు మైనారిటీ వాటా ఉంటుందని భారతదేశం స్పష్టంగా చెబుతోంది. దీనిని చైనా కంపెనీలు అంగీకరించాయి. భారతదేశం కూడా అనేక ఇతర షరతులు విధించింది. అటువంటి పరిస్థితిలో, భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య జరుగుతున్న దౌత్య యుద్ధంలో చైనా జోక్యం చేసుకోకపోవచ్చంటున్నారు నిపుణులు. భారతదేశం %-% అమెరికా మధ్య వాణిజ్యం మరోవైపు, భారతదేశం %-% అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్యం చిన్నదేం కాదు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం %-% అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %వి%131.84 బిలియన్లు. దీని అర్థం అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండటం ఇది వరుసగా నాలుగో సంవత్సరం. గత ఆర్థిక సంవత్సరంలో, అమెరికాకు భారతదేశం ఎగుమతులు 11.6 శాతం పెరిగి 86.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అయితే 2023-24లో ఇది 77.52 బిలియన్ డాలర్లుగా ఉంది. 2023-24లో 42.2 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు 2024-25లో 7.44 శాతం పెరిగి 45.33 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో అమెరికాతో వాణిజ్య మిగులు 35.32 బిలియన్ డాలర్ల నుంచి 2023-24 నాటికి 41.18 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల తర్వాత, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. సుంకాల తర్వాత అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రపంచంలోనే మొదటి దేశం భారతదేశం కావచ్చు. రెండు దేశాలు తమ వాణిజ్యాన్ని %వి%500 బిలియన్లకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాయి. అటువంటి పరిస్థితిలో, అమెరికా భారతదేశానికి వ్యతిరేకంగా వెళ్లి పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చే మూర?త్వానికి పాల్పడదంటున్నా ఆర్థిక నిపుణులు.

# డా. ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ కు బయలుదేరిన నాయకులు



**నమస్తే హైదరాబాద్ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో నుండి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ లో ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న 25వ రజతోత్సవ బహిరంగ సభకు తాజ్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభకు పెద్ద ఎత్తున నాయకులు బయలుదేరారు. ముందుగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక రకమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఒక్క హామీ ని సక్రమంగా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

బిఆర్ఎస్ పార్టీ పదేళ్లపాటు చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ సురేష్ మరియు మాజీ వార్డు సభ్యులు, కార్యకర్తలు నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల28వ తేదీ న (సోమవారం) ప్రజావాణి రద్దు .


**నమస్తే హైదరాబాద్ :** పభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి(ఆర్.ఓ.ఆర్.) చట్టం పై అవగాహన సదస్సులు గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నందున ఈ నెల 28 వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి, ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని, అధికారులకు సహకరించాలని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన: ఎంపీ చామల



**నమస్తే హైదరాబాద్ :**
భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పెద్ద అంబర్పేట్ లోని తన క్యాంపు కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో చేత ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొంది, సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి తన సిఫారసులతో 40 మంది లబ్ధిదారులకు 20 లక్షల విలువ గల చెక్కులను ఎంపీ గారు పంపిణీ చేశారు.

# ఏపీలో కాంగ్రెస్ నేత దారుణ హత్య..



అనంతపురం జిల్లాలో దారుణ హత్య జరిగింది. గుంతకల్లు రైల్వే వంతెన సమీపంలో కాంగ్రెస్ నేత దారుణ హత్యకు గురయ్యారు. ఆలూరు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న లక్ష్మీనారాయణను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. ఆయన్ను లారీతో ఢీకొట్టి, వేటకొడవళ్లతో నరికి చంపినట్టు తెలుస్తోంది.

లక్ష్మీనారాయణ, అతని కుమారుడితో కలిసి ఇన్నోవా వాహనంలో గుంతకల్ నుండి చిప్పగిరికి వెళుతుండగా.. రైల్వే వంతెన సమీపంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు టిప్పర్ తో ఇన్నోవా వాహనాన్ని ఢీకొట్టి. తర్వాత కారులో చిక్కుకున్న లక్ష్మీనారాయణను వేట కొడవల్లతో నరికి చంపినట్టు తెలుస్తోంది. అయితే కారులో ఉన్న అతని కుమారుడిని మాత్రం దుండగులు ప్రాణాలతో వదిలేశారు. ఈ ప్రమాదంలో అతని కుమార్ వినోద్ కూడా తీవ్రంగా గాయపడినట్టు సమాచారం.

# ఎండాకాలం ముంజలు తినకపోతే ఎట్టాగండి..



భానుడి భగభగలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. వచ్చే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ కీలక సూచన చేసింది. దీంతో చాలామంది సమ్మర్ డైట్ ఫాలో అవుతున్నారు..వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో ఇంట్లోనే ఉండటానికి ప్రయత్నిస్తున్నారు. మధ్యాహ్న వేళల్లో అత్యవసరమైతే బయటకు వస్తున్నారు. ఇంట్లో చల్లటి పానీయాలు తాగుతూ రెస్ట్ తీసుకుంటున్నారు. మరోవైపు వేసవి స్పెషల్ తాటి ముంజలను జనం ఇష్టంగా తింటున్నారు.అసలే మండే ఎండాకాలం.. ఇంట్లో నుంచి బయటికి వెళ్తే ఎండ దెబ్బతో బాడీ డిహైడ్రేషన్ గురవుతుంటి. అలాంటి సమయాల్లో తాటి ముంజలు తింటే మస్త్ రిలీఫ్ ఉ ఒటుందంటున్నారు సిద్ధిపేట జిల్లా వాసులు. హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ, పొట్లపల్లి గ్రామాల్లో భారీగా తాటి వనాలు ఉన్నాయి. మండే వేసవిలో సూర్యుని భగభగను తట్టుకునేందుకు తాటి ముంజలతో చెక్ పెడుతున్నారు ఇక్కడి స్థానికులు. చిన్నా, పెద్ద తేడా లేకుండా తాటి వనాల్లోకి వెళ్లి తాటి ముంజలను లొట్టలేసుకుంటూ తింటున్నారు. సహజ సిద్ధంగా ఈ ఎండాకాలంలో మాత్రమే దొరికే తాటి ముంజలకు భలే డిమాండ్ ఏర్పడింది. ఈ తాటి ముంజల్లో క్యాలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయని శరీరానికి కావలసిన శక్తిని అందిస్తాయని, బాడిలో ఉన్న హీట్‌ను బాగా తగ్గిస్తుంది అంటున్నారు స్థానికులు. 100 రూపాయలకు డజన్ తాటి ముంజలను అమ్ముతూ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు ఇక్కడి గీత కార్మికులు. చాలామంది ముంజలపై గోధుమ రంగులో ఉండే పొట్టు తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయని, ఆరోగ్యానికి మంచిదని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

# కార్మికుల పండుగ మే డే ను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు...**



**నమస్తే హైదరాబాద్ :**
ప్రపంచ కార్మిక దినోత్సవం కార్మికుల పండుగ మేడేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు కోరారు.

సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని సివిల్ సప్లై గోదాముల ఆవరణలో హమాలి కార్మికుల జనరల్ బాడీ సమావేశం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్యంగా అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా పని గంటలు తగ్గించాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని అనేక పోరాటాలు చేసి వేలాదిమంది కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు తో సాధించుకున్నదే మేడే పండుగ అని నేటి కేంద్ర ప్రభుత్వం ఆరోజు కార్మిక వర్గం చేసిన ప్రాణ త్యాగాలు పోరాటాలను నిర్వీర్యం చేస్తూ దేశంలో ఉన్న కార్పొరేట్ పెట్టుబడుదారులకు వత్తాసు పలుకుతూ కార్మిక చట్టాలను అమలు చేయకుండా కనీస వేతనాలు చెల్లించకుండా కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా చేస్తున్నాయని నేటికీ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా పెట్టి చాకిరి..చేయించుకుంటున్నాయని కార్మిక వర్గ ప్రాణ త్యాగాలతో ఏర్పడిన మేడేను కార్మిక వర్గం కుల మత ప్రాంతాలకు అతీతంగా పండుగలాగా జరుపుకోవాలని వారోత్సవాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య రామకృష్ణారెడ్డి ఎల్లయ్య నరసయ్య వెంకటేశం కోటేష్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# నూతన గౌడ యువజన సంఘం కమిటీ ఎన్నిక



**నమస్తే హైదరాబాద్ :**
మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో నూతన గౌడ యువజన సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బబ్బురి మనోజ్ కుమార్, ఉపాధ్యకులుగా నల్లమాస మనోజ్ కుమార్, ఆలేటి నవీన్, జనరల్ సెక్రటరీగా నల్లమాస ప్రవీణ్, సెక్రటరీ బబ్బురి మధు, ట్రెజరర్ శిగ సుధాకర్, కల్చరల్ కోఆర్డినేటర్ గా శిగ శ్రీనాథ్, కోల భాను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రంగు జాంగిర్, కోల భువన్, బాలాజీ ,సంఘం గౌరవ సభ్యులుగా మల్లం శ్రీనివాస్, శిగ సాయి, శివ దయాకర్, మాటూరి నాగరాజ్, రంగు మహేష్, సంఘం ముఖ్య సలహాదారులుగా యావగాని వెంకటేష్, నల్లమాస శివ, నల్లమాస మహేష్ బబ్బురి సాయినాథ్, కోల భరత్ లను గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బబ్బూరి మనోజ్ కుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నా నియామకానికి సహకరించిన గౌడ సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘము అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి





**నమస్తే హైదరాబాద్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. ఆదివారం మండల కేంద్ర%శీ%లో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహి%శీ%చి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ను స్వదేశీ విదేశీ, కార్పొరేట్ శక్తులకు, దారధత్త%శీ% చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల సామాజిక న్యాయం దెబ్బతింటుందని, రిజర్వేషన్లు రద్దు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించు కున్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి, 4లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి మే 2%ూ% జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్కపల్లి సురేందర్, కొండే నరసింహ, రాములు, ఎడవెల్లి ఎల్లమయ్య, రాములు, రేణుక,శ్రీరాములు, తాళ్ల సత్తయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన గౌడ యువజన సంఘం కమిటీ ఎన్నిక



**నమస్తే హైదరాబాద్ :**
మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో నూతన గౌడ యువజన సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బబ్బురి మనోజ్ కుమార్, ఉపాధ్యకులుగా నల్లమాస మనోజ్ కుమార్, ఆలేటి నవీన్, జనరల్ సెక్రటరీగా నల్లమాస ప్రవీణ్, సెక్రటరీ బబ్బురి మధు, ట్రెజరర్ శిగ సుధాకర్, కల్చరల్ కోఆర్డినేటర్ గా శిగ శ్రీనాథ్, కోల భాను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రంగు జాంగిర్, కోల భువన్, బాలాజీ ,సంఘం గౌరవ సభ్యులుగా మల్లం శ్రీనివాస్, శిగ సాయి, శివ దయాకర్, మాటూరి నాగరాజ్, రంగు మహేష్, సంఘం ముఖ్య సలహాదారులుగా యావగాని వెంకటేష్, నల్లమాస శివ, నల్లమాస మహేష్ బబ్బురి సాయినాథ్, కోల భరత్ లను గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బబ్బూరి మనోజ్ కుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నా నియామకానికి సహకరించిన గౌడ సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘము అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి-సిపిఎం



**నమస్తే హైదరాబాద్ :**
:ఆదివారం కురిసిన అకాల వర్షం కారణంగా మండలంలో ఐకెపి, సింగిల్ విండో కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం కారణంగా మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ఐకెపి,సింగిల్ విండో కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం తడిసి ముద్దయిందని, దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిదంగా కొనుగోలు కేంద్రాల్లో సరిపడ టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచి భవిష్యత్తులోనైనా దాన్యం తడవకుండా ధాన్యానికి రక్షణ కల్పించాలని, ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని, లారీల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రైస్ మిల్లర్ల మధ్యన ప్రభుత్వం మధ్యన ఎలాంటి సమస్యలు లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రకాష్ గార్డెన్లో ఏర్పాటుచేసిన మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని మధుర క్షణాలు మధుర జ్ఞాపకాలు స్మరించుకుంటూ సంపద కన్నా సంస్కారం ముఖ్యం పెద్దలపట్ల గౌరవంగా ఉండాలని అందరూ తోటి స్నేహితులతోటి ప్రేమ భావనతో స్నేహపూర్వకంగా ఉండాలని ఎల్లప్పుడూ కలిసిమెలిసిగా ఉండాలని సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడాలని ఉపాధ్యాయులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సుదగాని రాజారాం, మాధవి, సత్యనారాయణ,యమ రాజు అశోక్, శ్రీనివాస్,మహేందర్, విద్యార్థులు బాలకృష్ణ, హరీష్, మల్లేష్, అనిల్, సిద్ధి మల్లేష్, ఉపేందర్, మధు, సంధ్యారాణి, ఉషారాణి, అలివేలు,ప్రమీల జ్యోతిలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



# నేరేడు పండు పిల్లలకు, పెద్దలకు మస్తు మంచిది..!



వేసవిలో నేరేడు పండు విస్తృతంగా లభిస్తుంది. ఈ కాలంలో దాహాన్ని తగ్గించడంలో శరీరాన్ని చల్లబరచడంలో నేరేడు మంచి పాత్రను పోషిస్తుంది. ఇది పేగు సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో రక్తపోటును సమతుల్యంలో ఉంచడంలో కూడా ఇది సహకరిస్తుంది. ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో నేరేడు కీలక పాత్ర పోషిస్తుంది.నేరేడు పండు ఆరోగ్యానికి మేలు చేస్తుంది కాని దీనిని అధికంగా తినడం వల్ల కొన్ని సమస్యలు వస్తాయి. ఇందులో ఫైబర్, టానిన్లు అధికంగా ఉంటాయి. ఎక్కువగా తినడం వల్ల పేగులపై ఒత్తిడి పెరిగి కడుపు నొప్పి, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తుతాయి. కొంతమందికి జీర్ణక్రియ సమస్యలు కలుగుతాయి. అందువల్ల మితంగా తినడం అవసరం.

నేరేడు విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. చర్మానికి మేలు చేయడంలో ఇది సహాయపడుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రకాశవంతంగా కనిపించడంలో ఇది ఉపయోగపడుతుంది. అయితే కొంతమందిలో మొటిమలు, చిన్న చర్మ రుగ్మతలు వచ్చే అవకాశం ఉంది. కనుక ఎక్కువగా తినకుండా జాగ్రత్తగా ఉండాలి.నేరేడు పండులో ఉండే ఆమ్లత్వం దంతాలపై ఉన్న ఎనామిల్‌ను బలహీనపరుస్తుంది. దీని వల్ల దంతాలు నెమ్మదిగా బలహీనపడే ప్రమాదం ఉంది. ఇందులో ఆక్సలేట్‌లు కూడా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో కాల్షియంతో కలసి మూత్రపిండాల్లో రాళు ఏర్పడే అవకాశం ఉంది. అందువల్ల నేరేడు తినేటప్పుడు పరిమితిని పాటించాలి.నేరేడు తిన్న వెంటనే నీరు తాగడం మంచిది కాదు. అలాగే పండు తినడానికి ముందు లేదా తిన్న వెంటనే పాలు తాగకూడదు. ఊరగాయలు వంటి కారమైన ఆహారాలతో కూడా ఈ పండును తీసుకోవడం మంచిది కాదు. ఇవి జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. సరైన పద్ధతిలో తీసుకుంటే మాత్రమే ఈ పండులోని మేలు పొందవచ్చు.నేరేడు తక్కువ గ్లైసెమిక్ సూచిక కలిగి ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. అయితే అధికంగా తీసుకుంటే రక్తపోటు తగ్గడం, వికారం వంటి సమస్యలు కలుగుతాయి. అందువల్ల నిత్యం పరిమిత మోతాదులోనే తీసుకోవాలి. ప్రతి రోజు 1 నుంచి 2 సార్లు మాత్రమే నేరేడు తీసుకోవడం మంచిది. పండిన పండ్లను మాత్రమే తినాలి. పచ్చి పండ్లు జీర్ణ సమస్యలు కలిగించే అవకాశం ఉంటుంది. గర్భిణీ స్త్రీలు నేరేడు తిన్న తర్వాత నోటి పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలి. ఇలా చేస్తే ఆరోగ్యంపై మంచి ప్రభావం ఉంటుంది.

# విధి రాతను అధిగమించి పదో తరగతిలో ఫస్ట్ క్లాస్..

బాలయ్యకు కోపం ఎక్కువబ్బా.. ఫ్యాన్స్ ను కొడతాడు.. బూతులు మాట్లాడతాడు'.. ఇలా హీరో బాలకృష్ణ గురించి తరచూ ఇలాంటి నెగెటివ్ కామెంట్స్ వినిపిస్తుంటాయి. కానీ బయటకు కనిపించినా బాలయ్య మనసు బంగారం లాంటిదని ఆయన గురించి బాగా తెలిసిన వాళ్లు చెబుతుంటారు. కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ సాయం చేస్తుంటారీ నందమూరి హీరో. అందులో భాగంగానే బసవ తారకం ఆస్పత్రి ద్వారా ఎంతో మందికి చికిత్సఅందిస్తున్నారు. అలాగే అభిమానులు కష్టాల్లో ఉండే అడిగి మరీ సాయం చేస్తుంటారు. తాజాగా ఆయన మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో తూర్పుగోదావరి జిల్లా అన్నదేవరపేటకు చెందిన దివ్యాంగురాలు లావణ్య లక్ష్మి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యింది. ఇందులో గొప్పే ముందీ అనుకుంటున్నారా? ఆ అమ్మాయి పూర్తిగా దివ్యాంగురాలు. అన్నీ మంచం పైనే. ఇతరుల సాయం లేకుండా ఒక చిన్న పని కూడా చేయలేని దీన స్థితి. అయితేనేం చదువుకోవాలన్న ఆకాంక్ష ముందు ఆ కష్టాలన్నీ పక్కకెళ్లిపోయాయి. దృఢ సంకల్పంతో పదో తరగతి పరీక్షలు రాసి ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణురాలైంది. 345 మార్కులు సాధించి ఔరా అనిపించింది. దీంతో అందరూ ఈ దివ్యాంగురాలిని తెగ మెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే లావణ్య లక్ష్మి గురించి తెలుసుకున్న బాలయ్య ఫోన్ చేసి మరీ ఆమెను అభినందించారు. 'చాలా సంతోషంగా ఉందమ్మా.. చాలా గర్వంగా ఉంది. 345 మార్కులు రావడం చాలా సంతోషంగా ఉంది. నీకేమీ లోటు ఉండదు. భగవంతుడికి ఒక ఛాలెంజ్ విసిరి, ఈ ఘనత సాధించినందుకు చాలా గర్వంగా ఉంది చెల్లెమ్మా' అంటూ ఆప్యాయంగా పలకరించాడు బాలయ్య. దీంతో లావణ్య ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. బాలయ్య ఫోన్ చేయడంపై లావణ్య లక్ష్మి మాట్లాడుతూ 'నాకు ఫోన చేసి అభినందించిన బాలకృష్ణ సార్‌కి థ్యాంక్స్' అని ఎమోషనల్ అయ్యింది. అంతకు ముందు మంత్రి లోకేష్ కూడా లావణ్యను అభినందించారు. అలాగే మాజీ మంత్రి, టీడీపీ నేత జవహర్ కూడా లక్ష్మీ ఇంటికి వెళ్లి మరీ అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతోంది. ముఖ్యంగా బాలయ్య ఫ్యాన్స్ ఈ వీడియోను తెగ షేర్ చేస్తున్నారు' జై బాలయ్య.. ఇదిరా మా బాలయ్య' అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేసేందుకు రెడీ అవుతున్నారు బాలయ్య.




# మార్కెట్‌లోకి బడ్జెట్ ఫ్రెండ్లీ టాటా కారు లాంచ్.




టాటా మోటార్స్ తన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ కారు టాటా ఆల్ట్రోజ్‌కు ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను మే 21న లాంచ్ చేయబోతోంది. ఈ మేరకు కంపెనీ వర్గాలు విశ్వసనీయ సమాచారాన్ని అందించాయి. టాటా ఆల్ట్రోజ్ అనేది ప్రీమియం హ్యాచ్‌బ్యాక్. దీనిని క్రాస్‌ఓవర్ హ్యాచ్‌బ్యాక్ అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా సంప్రదాయ ఆల్ట్రోజ్ కార్ల కంటే ఈ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ కారు డిజైన్‌లో మార్పు ఉంటుంది. అలాగే కొన్ని ప్రత్యేక ఫీచర్లు కూడా ఆకట్టుకుంటాయి. ఇటీవల ఈ టాటా కారుకు సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ కారు ఫ్రంట్ వ్యూ చాలా అధునాతనంగా ఉంది. టాటా నెక్సాన్, హారియర్ లుక్‌లో కనిపించే ఈ కారు విడుదలైతే ఆ కార్లకు గట్టి పోటినివ్వనుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ కారు గ్రిల్, బంపర్ కారుకు స్పోర్టీ లుక్‌ను ఇస్తున్నాయి. అలాగే టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ కారులో ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేశారు. టాటా కొత్త ఆల్ట్రోజ్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు కూడా ఉంటాయని భావిస్తున్నారు. వెంటిలేటెడ్ సీట్ల కోసం కూడా కొత్త ఎంపికలు ఉంటాయి. ఇంజిన్ విషయానికి వస్తే పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీలలో పెద్దగా మార్పు ఉండదని నిపుణులు చెబుతున్నారు. అధునాతన ఏడీఏఎస్ వ్యవస్థ ఈ కారు ప్రత్యేకత. టాటా ఆల్ట్రోజ్ మారుతి సుజుకి బాలెనో, స్విఫ్ట్ లకు ప్రత్యక్ష పోటీని ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొత్త డిజైన్ (పదునైన హెడ్‌లైట్లు, అప్‌డేటెడ్ గ్రిల్, 6 ఎయిర్‌బ్యాగులు వంటి భద్రతా లక్షణాలతో ఆల్ట్రోజ్ కొనుగోలుదారులు దీనిని బాలెనో, స్విఫ్ట్ కంటే మెరుగైన ఎంపికగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే మారుతి మోడళ్ల ఇంధన సామర్థ్యం, బ్రాండ్ నమ్మకంతో పోలిస్తే టాటా ధర, ఏడీఏఎస్ వంటి లక్షణాలు అధునాతనంగా ఉంటాయి. ఈ విభాగంలో సాంకేతికత, డిజైన్ మాత్రమే గేమ్-ఛేంజర్‌లుగా ఉంటాయని నిపుణులు వివరిస్తున్నారు.

# ఆ లెజండరీ బౌలర్ ను వెనక్కునెట్టిన బూమ్ బూమ్!



ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ (%వీ×) జం% లక్నో సూపర్ జెయింట్స్ (%బూ+%) మధ్య వాంఖడే స్టేడియంలో జరిగిన 45వ మ్యాచ్‌లో ముంబై స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా శ్రీలంక దిగ్గజం లసిత్ మలింగను వెనక్కి నెట్టి ఒక గొప్ప మైలురాయిని అందుకున్నాడు. బుమ్రా తన 141 ఇన్నింగ్స్‌లలో 174 వికెట్లు తీసి మలింగ(170 వికెట్లు, 137 ఇన్నింగ్స్‌లలో)ని అధిగమించాడు. ఈ జాబితాలో హర్భజన్ సింగ్ 127 వికెట్లతో మూడవ స్థానంలో ఉన్నాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మూడవ ఓవర్ బౌలింగ్‌కు వచ్చిన బుమ్రా తన తొలి ఓవర్లోనే విజృంభించాడు. మిడిల్, లెగ్ స్టంప్ వైపు వేసిన బ్యాక్-ఆఫ్-లెంగ్త్ బంతిని ఐడెన్ మార్క్రమ్ ఫ్లిక్ చేయబోయి లోపలి అంచుని తాకించడంతో, బంతి నేరుగా బ్యాక్‌వర్డ్ స్క్వేర్ వద్ద నమన్ ధీర్ చేతికి చేరింది. ఈ క్యాచ్‌తో ముంబైకు కీలకమైన వికెట్ దక్కింది, ఎందుకంటే మార్క్రమ్ లక్నో జట్టులో అత్యధిక స్కోరర్లలో ఒకడు.మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచిన లక్నో బౌలింగ్ ఎంచుకుంది. ముంబై ఓపెనర్లు రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్ జట్టుకు మంచి ఆరంభం ఇచ్చారు. అయితే మయాంక్ యాదవ్ తిరిగి ఐపీఎల్‌లో ప్రవేశించి రోహిత్ శర్మను కేవలం 12 పరుగులకే పెవిలియన్‌కి పంపించాడు. అనంతరం ర్యాన్ రికెల్టన్, సూర్యకుమార్ యాదవ్ కలిసి 55 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నిర్మించారు. రికెల్టన్ 32 బంతుల్లో 58 పరుగులు చేయగా, సూర్యకుమార్ యాదవ్ కేవలం 28 బంతుల్లో 54 పరుగులు చేశాడు. ఇదే సమయంలో నమన్ ధీర్ 11 బంతుల్లో 25 పరుగులు, కార్బిన్ బాష్ 10 బంతుల్లో 20 పరుగులు చేస్తూ స్కోర్ బోర్డును వేగంగా పెంచారు. ఈ ప్రయత్నాలతో ముంబై ఇండియన్స్ లక్నో సూపర్ జెయింట్స్‌కు భారీగా 216 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్నో బౌలింగ్ విభాగంలో మయాంక్ యాదవ్, అవేశ్ ఖాన్ చెరో రెండు వికెట్లు సాధించారు. మొత్తంగా ఈ మ్యాచ్ జస్ప్రీత్ బుమ్రా చరిత్రలో నిలిచిపోయే రోజుగా, ముంబై ఇండియన్స్ సమష్టిగా చూపిన అద్భుత ప్రదర్శనగా గుర్తించబడింది. ఈ నేపథ్యంలో జస్ప్రీత్ బుమ్రా ప్రదర్శన ముంబై ఇండియన్స్ జట్టుకు మరింత ఉత్సాహాన్ని నింపింది. ఐపీఎల్‌లో బుమ్రా చూపించిన స్థిరమైన ఫామ్, కీలక సమయంలో వికెట్లు తీసే నైపుణ్యం అతనిని ముంబై విజయాలలో కీలక ఆటగాడిగా నిలిపాయి. ప్రత్యేకంగా ఈ సీజన్‌లో బుమ్రా అత్యంత క్రమబద్ధమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్లపై మానసిక ఒత్తిడిని పెంచాడు. లసిత్ మలింగ రికార్డును అధిగమించిన ఈ ఘనతతో, బుమ్రా తన స్థానాన్ని "ముంబై ఇండియన్స్ లెజెండ్"గా మరోసారి ముద్రించుకున్నాడు. అతని ధాటికి, స్ఫూర్తికి ముంబై జట్టు మిగతా సీజన్‌కు మరింత ధైర్యంగా ముందుకు సాగనుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 28-04-25 (4).pmd 8 4/28/2025, 1:01 AM